

ఇంటిలిజెన్స్ డిఎస్‌పిగా మురళీమోహన్

ప్రజాశక్తి-అమలాపురం

కాకినాడ, కోనసీమ జిల్లాల ఇంటిలిజెన్స్ డిఎస్‌పిగా సుంకర మురళీమోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్‌టిఆర్ జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై కాకినాడ కోనసీమ జిల్లాలకు డిఎస్‌పిగా వచ్చారు. గతంలో ఉమ్మడి జిల్లాలో పని చేసిన అనుభవం మురళీమోహన్‌కు ఉంది. ఈ సందర్భంగా డిఎస్‌పి మురళీమోహన్‌ను పోలీస్ అధికారులు పట్టణ ప్రముఖులు కలిసి ప్రత్యేకంగా అభినందించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న సుంకర మురళీమోహన్

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరిష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవెన్యూ, పోలీస్ న్యాయవ్యవస్థలు కృషి చేయాలని ఎంపీ గంటి హరీష్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్‌సి, ఎస్‌టి దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, సమాజంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత చట్టాల పట్ల అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిర్దేశిత సమయం 60 రోజులలో చార్జిషీట్లు దాఖలు చేయాలని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టులలో కేసుల సత్వర పరిష్కారం కొరకు ఎటువంటి జాప్యం జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కేసుల సత్వర విచారణకు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటికప్పుడు తహశీల్దార్లు జారీ చేయాలన్నారు. నిజమైన బాధితులకు న్యాయం జరిగినప్పుడే చట్టం యొక్క ఉద్దేశం నెరవేరుతుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యాయ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. గతంలో జరిగిన కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను, ఈ త్రైమాస కాలంలో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించాలన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు కాబడిన ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలన్నారు.

నివేదికలు ఎంఎల్‌ఎలకు తెలియజేయాలి

స్థానిక ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనం దరావు మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్, చార్జిసీటు నమోదు ప్రస్తుత స్థితిగతులు పురోగతి అంశాల నివేదికలను ఇకపై నియోజకవర్గాల వారీగా రూపొందించి ముందుగా సంబంధిత ఎంఎల్‌ఎలకు తెలియజేయాలన్నారు. తదుపరి ఆ యొక్క కేసుల పట్ల వివరాలు తమకు కూడా తెలిసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. తప్పుడు కేసులు విషయంలో ఏయే కారణాలు చేత ఆయా కేసులను తిరస్కరించారో కూడా తెలియజేయాలన్నారు. బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విష యం లో జాప్యం జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమ లు చేయాలన్నారు. శాంతియుతమైన సామరస్యమైన పౌర జీవనాన్ని పెంపొందించేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాల్లో సమాన అవకాశాలను పొందేం దుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారాల నుండి రక్షణ పొందేందుకు ఈ చట్టం రూపొందించబడిందన్నారు.

విచారణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసుల విచారణ వేగ వంతం చేసి బాధితులకు సత్వర న్యాయం, నష్టపరిహారాలను అందించాలన్నారు. దోషులకు తప్పనిసరిగా శిక్షపడాలని, అలాగే ప్రేరేపిత కేసులతో చట్టం దురు పయోగం కాకుండా చూడాలన్నారు. రక్షిత వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అదే స్ఫూర్తితో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ప్రయోజనక రమైన, నిర్మాణాత్మకమైన సూచనలు, సమీక్షలతో ఎస్‌సి, ఎస్‌టి వర్గాల రక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు పనిచేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసుల పరిశోధన విచారణ ప్రగతి, విచార ణ, కోర్టు కేసులలో కన్విక్షన్, బాధితులకు పరిహారం అంశాలపై పోలీస్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తూ జీవనోపాదులు మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ రెవెన్యూ అధికారులు డివిజన్ల వారీగా కేసు నెంబర్ల వారీగా ఎఫ్ఐఆర్ నమోదు, చార్జిషీట్ నమోదు నష్టపరిహారాలు చెల్లింపు, కేసు స్థితిగ తులు న్యాయస్థానాలలో పురోగతి అంశాలపై సమీక్షించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కా రానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎవిఆర్. ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి.జ్యోతిలక్ష్మి దేవి, ఆర్‌డిఒలు జి,కేశవ ర్ధన్ రెడ్డి, ఎస్.సుధా సాగర్, జెవివి.సత్యనా రాయణ, డిఎస్‌పిలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ హరీష్, కలెక్టర్ మహేష్‌కుమార్ ఎంఎల్‌ఎ ఆనందరావు



సమావేశంలో పాల్గొన్న అధికారులు,డిఎస్‌పిలు



ముమ్మిడివరం నియోజకవర్గ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

వాస్తవాలను వెలుగులోకి తెచ్చే పత్రిక 'ప్రజాశక్తి'

ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా వాస్తవాలను ధైర్యంగా వెలుగులోకి తెచ్చే ప్రజాశక్తి అని స్థానిక ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. శుక్రవారం ముమ్మిడివరం నియోజకవర్గం ప్రత్యేక అనుబంధం సంచికను స్థానిక ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక బడుగు బలహీన వర్గాలు, కార్మికుల పక్షాన పనిచేస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తోందని అన్నారు .ప్రతి రాజకీయ పార్టీకి ఒక పత్రిక ఉన్న నేటి రోజుల్లో 'ప్రజాశక్తి'కి ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు .పత్రికలు ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, ఈతకోటి శ్రీనివాస్, మురళీకృష్ణ ,ప్రజాశక్తి కన్వీనర్ ఎన్.పావన మూర్తి, డివిజన్ ఇన్‌ఛార్జి భీమేష్, విలేకర్లు జె.శ్రీనివాస్, జి.మల్లేశ్వరరావు, బి.శరత్,కుమార్, ఎంపిటిసి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహి ంచారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అయినవిల్లి: మండలంలోని విలస గ్రామంలో గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్త కుండా ఆరు రోజులుగా శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నాట్లు సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్, సునీల్ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రామంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శానిటేషన్ చేసి ప్రజలకు పరిశుభ్రత పై అవగహన కల్పిస్తూ జ్వరాలు ప్రబలకుండా కాచి చల్లార్చిన వేడి నీళ్లు, వేడి పదార్థాలు తీసుకోవాలి సూచించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.ఆదిలక్ష్మి సచివాలయం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం (అల్లవరం): స్వచ్ఛతా హి సేవ లో భాగంగా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామపంచాయితీ నెంబర్ 4 కాలువ గట్టు నందు సర్పంచ్ రాకాపు విజయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి ఎన్‌వివి.సత్యనారాయణ మూర్తి సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు గ్రామ వార్డు సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ కమిటీ కూటమి నాయకులు, గ్రామసచివాలయ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విలస సర్పంచ్

నేడు సీతారాం ఏచూరి సంస్మరణ సభ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కార్మిక ఉద్యమాల నేత, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు జి.దుర్గాప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఏచూరి సంస్మరణ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు మండల పరిధిలోను, నగర పంచాయతీ పరిధిలోని కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ మరియు రెగ్యులర్ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు, వామ పక్ష పార్టీల అనుబంధ సంఘాలు,ప్రజా సంఘాలు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

22 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల కు చెందిన 22 మంది విద్యార్థులకు ప్రముఖ దివిస్ ల్యాబ్ యాజమాన్యం ఇంటర్వ్యూలు నిర్వహించిన ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఉద్యోగులకు వార్షిక వేతనం సుమారు రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ అభినందించారు. ఎంపికైన వారు విశాఖపట్నం, హైదరాబాద్ కేంద్రాల్లో పని చేయవలసి ఉంటుంది. ఉద్యోగాలు సాధించిన వారిని కళాశాల ఎఒ కరాటం ప్రవీణ్, కె.శ్రావణ్ దిలీప్, వై.వరప్రసాద్, మల్లిపూడి విజయలక్ష్మి, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

జిఒ 117 రద్దు చేయాలని పిఆర్‌టియు డిమాండ్

ప్రజాశక్తి -మామిడికుదురు

ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిన జీవో 117 ను తక్షణమే ప్రభుత్వము రద్దు చేయాలని పిఆర్‌టియు నాయకులు డిమాండ్ చేశారు మామిడికుదురు హైస్కూల్లో మండల శాఖ అధ్యక్షుడు పల్లంరాజు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. రెండేళ్ల నుంచి విడుదల కాని పాఠశాల గ్రాంటులను మంజూరు చేయాలని సమావేశం తీర్మానించింది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయి పడ్డ ఎపి జిఎల్ ఐ, సరెండర్ లీవ్, బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల కమిటీనాయకులు పాలుగున్నారు.

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-అంబాజీపేట

మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జివి.సరోవరావు ఆధ్వర్యంలో శుక్రవారం 16 వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. అంబాజీపేట మండల పరిధిలో 16 గ్రామాలకు సంబంధించిన పనులను డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ వివరించారు. ఈ కార్యక్రమంలో డివిఒ కె.భీమేశ్వరరావు, అకౌంట్స్ మెన్ అడపా వెంకట శ్రీనివాసరావు, హెచ్‌ఆర్ అకౌంటెంట్ సత్యనారాయణ, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపిపి నేతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఇది మంచి ప్రభుత్వం'



పేరాయిచెరువు సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఆనందరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజాప్రతి నిధులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజుల చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

ఉప్పలగుప్తం: సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు ఈ వందరోజుల పాలనే నిదర్శనమని ఎంఎల్‌ఎ అయితా బత్తుల ఆనందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా శుక్రవారం ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయి చెరువులో టిడిపి నాయకుడు మధుర నరసింహ మూర్తి ఇంటి వద్ద టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ ఆనందరావు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఎంఎల్‌ఎ ఆనందరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని అయినప్పటికీ ఈ వంద రోజుల్లో వంద మంచి పనులు చేసిన ఘనత తమ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ ముందుకు తీసుకువెళ్లి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచిని వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడిమి చిన్నవరాజు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, నాయకులు పెచ్చెట్టి చంద్రమౌళి,రవణం మధు, లంకే భీమరాజు,చిక్కం పెద్దబ్బులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: గోపాలపురంలో గ్రామ సర్పంచ్ సబ్బితి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సాయిబాబా, డిటీ సత్యవతి, వ్యవసాయ అధికారి మీన, ఎపిఒ కవిత, హౌసింగ్ జెఇ జెజిబాబు, ఆర్ డబ్ల్యుఎస్, ఇరిగేషన్ అధికారులు, కార్యదర్శి అన్వర్, హెల్త్ సిబ్బంది, అంగన్ వాడీలు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాసు, ఎన్‌డిఎ నాయకులు ఆ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలోని గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ నాతి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు : మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంపై ఎంపిడిఒ కుసుమ వెంకటేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. అ కార్యక్రమంలో భాగంగా 23న ఆదుర్రులో జరిగే గ్రామ సభలో పి గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ, 24న ఈదరాడలో జరిగే గ్రామ సభలో రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ పాల్గొంటారన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

అంబాజీపేట: ఇరుసుమండ సర్పంచ్ అక్కిశెట్టి నాగమణి పెద్ద ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారిణి, తహశీల్దార్ జె.వెంకటేశ్వరి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, సిబ్బందితో పాటుగా సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మిడివరం: స్థానిక సిహెచ్ గున్నేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొలకోటీ దొర బాబు అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు మొక్కలు నాటి ప్రార ంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.రాజశ్రీ, సచివాలయ సిబ్బంది, నాయకులు గుత్తుల సాయి, చెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం (అల్లవరం): బోడసకుర్రు గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.



ఇరుసుమండలో మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ



గోపాలపురంలో మాట్లాడుతున్న కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు



సిహెచ్ గున్నేపల్లిలో మొక్క నాటుతున్న ఎంఎల్‌ఎ సుబ్బరాజు

మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-అమలాపురం

రావులపాడులో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతురాలు గువ్వాల వరలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రావులచెరువు లో జరిగిన బాణాసంచా పేలుడు ఘటన బాధాకరమన్నారు. మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులు నేటికీ వైద్యం పొందుతున్నారని వారందరికీ మెరుగైన వైద్యం అందించి వారికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటనకి సంబంధించినటువంటి పూర్తి విచారణ నేటికీ పూర్తి కాలేదన్నారు. బాణసంచా సామగ్రి తయారు చేస్తున్నటువంటి ఆరోపణలు చుట్టపక్కల ప్రజలు తెలియ జేస్తున్నప్పటికీ పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం కరెక్ట్ కాదన్నారు. ఘటనకి సంబంధించిన టువంటి పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ బాణసంచా తయారీదారులపై కఠినమైన చర్య తీసుకోవాలని, అలసత్వం వహిస్తున్న అగ్ని మాపక, సేఫ్టీ అధికారులపైనా, బాధ్యులైన జిల్లా అధికారుల పైనా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆపదలో ఆసరాగా 'గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి'

ప్రజాశక్తి-రాజోలు

ఆపదలో వున్న పేదలను ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ ముందుంటుందని ఆ సంస్థ అధ్యక్షుడు కట్టా భాస్కర్ అన్నారు. శుక్రవారం మల్కిపురం మండలం విశ్వేశ్వరాయపురం శివారు కత్తిమండ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన గుబ్బల మల్లేశ్వరరావు గత కొంతకాలం క్రితంనుండి బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం కూడా చేయించుకోలేని స్థితిలో ఉండగా సంస్థ స్థానిక సభ్యుడు చెల్లుబోయిన సుబ్రహ్మణ్యం తమ సంస్థకు తెలియజేయడంతో వైద్యసేవలకు నిమిత్తం రూ.38,500 సంస్థ సభ్యులు, గ్రామపెద్దల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్, సభ్యులు బైరిశెట్టి వెంకటరమణ, కట్టా శివ, కడలి రాంబాబు, కడలి శ్రీనివాస్ బొంతు గోపాలకృష్ణ, చెల్లుబోయిన సూర్యం మాస్టారు, గుబ్బల సత్యనారాయణ మూర్తీ , కోళ్ల జయబాబు పాల్గొన్నారు.



బాధితునికి ఆర్థిక సాయం అందజేత

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో శుక్రవారం హెచ్‌ఎం ఎల్.రాణి అధ్యక్షతన మండల స్థాయి అండర్-14, అండర్-17 బాలికల బాలుర క్రీడా పోటీల ఎంపికలను జెడ్‌పిటిసి సభ్యుడు సంపదరావు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఎస్‌ఎంసి చైర్మన్ వాలా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుత్తాల సుభాష్, చంద్రరావు, నాయకులు మంచెం బాలకష్ణ, చప్పిడి నాగేశ్వరరావు, గొలకోటి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: జెడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం మండల స్థాయి బాలికల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు కో కో, కబాడీ, వాలీబాల్, పోటీల్లో పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలను పాఠశాల హెచ్‌ఎం వంగా శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీలు ఎమ్.సత్యనారాయణ, మేక సత్యనారాయణ, దుర్గా రాంప్రసాద్ ,బేగం, రవికుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు వ్యక్తిగత రుణాలపై అవగాహన

ప్రజాశక్తి-ఆలమూరు

మడికిలో డ్వాక్రా మహిళలకు వ్యక్తిగత లోన్ల మంజూరుపై ఎపిఎం ఎం.ధనరాజు ఆధ్వర్యంలో ఎస్‌బిఐ మడికి బ్రాంచ్ మేనేజర్, ఐ.తనూజా, స్థానిక కూటమి నాయకుల సమక్షంలో శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎపిఎం మాట్లాడుతూ మహిళలు చేపట్టే వివిధ వ్యాపార కార్యకలాపాలకు పిఎంఇజిపి, పిఎమ్ఎఫ్ఇ, ముద్ర లోన్ మొదలగు స్కీములు దోహద పడుతున్నాయన్నారు. వీటి ద్వారా చిరు వ్యాపారులు తాము నిర్వహించుకునే వ్యాపారాన్ని బట్టి బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. అలాంటివారు దరఖాస్తు చేసుకుంటే లోన్లు ఇప్పిస్తారన్నారు. దరఖాస్తు చేసుకునే ఆన్లైన్ విధానంలో గ్రామ స్థాయిలో విఒఎలు, మండల స్థాయిలో సిసిలు, ఎపిఎంల ద్వారా సహాయ సహకారాలు అందిస్తార న్నారు. కార్యక్రమానికి కూటమి నాయకులు దొండపాటి సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎపిఎం ధనరాజు

ఘనంగా పాపారావు పుట్టినరోజు

ప్రజాశక్తి-ఆలమూరు

కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చింతలూరు ఎస్‌సి కాలనీలో లాయర్ కప్పల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పాపారావుకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించారు.

కార్టూ'నిజం'



కోటిపల్లి సోమేశ్వరాలయం వద్ద ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోటిపల్లి సోమేశ్వర స్వామి వారి ఆలయం ఎదురుగా గల సోమగుండం చెరువును ఆనుకునే ఉన్న ఆక్రమణలను శుక్రవారం తొలగించారు. కోటిపల్లి గ్రామానికి చెందిన నసకపల్లి మల్లేశ్వరరావు జిల్లా కలెక్టర్కు ఎండోమెంట్స్ గ్రీవెన్స్‌లోను సోమగుండం చెరువు ఆక్రమంలో గురైందని ఆక్రమం తొలగించాలని ఫిర్యాదు చేశారు. 9.6 ఎకరాలు సోమగుండం చెరువు చుట్టూ ఆక్రమణలకు గురైందని గుర్తించిన దేవాదాయశాఖ అధికారులు తొలగించేందుకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో ప్రొక్లెయినర్లు ఉపయోగించి ఆక్రమణ తొలగించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఇఒ శ్రీదేవి ఆలయ సిబ్బంది సమక్షంలో ఆక్రమణం తొలగించారు. ఆ క్రమం తొలగింపులో ఉద్రిక్త పరిస్థితులు పరిస్థితులు నెలకొన డంతో రామచంద్రపురం డిఎస్‌పి రామకష్ణ ఆధ్వర్యంలో రామచంద్రాపురం సిఐ అశోక్ కుమార్, మండపేట సిఐ దొర రాజు ఆధ్వర్యంలో ద్రాక్షారామ, కె.గంగవరం ఎస్‌ఐలు పోలీసులు పాల్గొని శాంతిభద్రతలు పర్యవేక్షించారు.



ఆక్రమణల తొలగింపు,(ఇన్‌సెట్)లోపోలీసులతోమాట్లాడుతున్న ఓలేటి లక్ష్మి


కొన్ని ఆక్రమణలే తొలగించడంతో విమర్శలు

కోటిపల్లి సోమగుండం చెరువు చుట్టూ ఉన్న ఆ క్రమంలో అన్ని వదిలేసి కేవలం ముగ్గురుకి చెందిన ఇల్లు ను మాత్రమే తొలగించడం ఏమిటని గ్రామానికి చెందిన ఓలేటి లక్ష్మి అధికారులను నిలదీసింది తాను 30 సంవత్సరాలుగా జీవిస్తున్నానని తన ఇంటిని తొలగించడంపై స్థానిక డిఎస్‌పి రామకృష్ణను ఆమె నిలదీసింది. అధికారుల ఆదేశాల ప్రకారం ఆ క్రమలో తొలగించినట్లు పోలీసులు వివరించారు . చెరువు చుట్టూ ఆక్రమణలను వదిలి కేవలం కొన్నింటిని తొలగించడం పలు విమర్శలకు తావిస్తోంది.

సిహెచ్‌సికి సర్జికల్ కిట్లు, బెడ్డ్ షీట్ల పంపిణీ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

సిహెచ్ సి కి జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం సర్జికల్ కిట్లు, మాస్కులు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. అంగర గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు తోరాటి శ్రీనివాస్ ఆర్థిక సౌజన్యంతో ఆసుపత్రికి ఉపయోగకరంగా ఉండే వీటిని సిహెచ్‌సి సూపరింటెండెంట్ రాకేష్ చౌదరికి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులకు రాకేష్ చౌదరి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకుల పిల్లా బసవరాజు, అడపాటి నారాయణమూర్తి, దానేటి శరత్, సుధా తేజ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కిట్లు, బెడ్ షీట్లు ,అందజేస్తున్న జనసేన నాయకులు

నేరాలు ఘోరాలు

బలవంతపు వసూళ్ల కేసులో నిందితునికి రెండేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో డ్వాక్రా గ్రూపు వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసిన కేసులో ముద్దాయి బొద్దని రాధా అపర్ణకు న్యాయస్థానం రెండేళ్లజైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించింది. 2015లో ఎపిఎం బొద్దని రాధాఅపర్ణ పనిచేసేది. ఈ క్రమంలో యానిమేటర్లను వేధించి డ్వాక్రా గ్రూపుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసి ఆ డబ్బును సొంత పనులకు వినియోగించుకునేది. డ్వాక్రా సంఘాల నుంచి వసూలు చేసిన రూ.12,74,500లను సొంతానికి వాడుకుని మోసం చేసినట్లు బుంగా మంగాలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పటి ఎస్ఐ ఎలిజబెత్ కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లీలా శ్యామ్ సుందరి శుక్రవారం శిక్షను ఖరారు చేస్తూ తీర్పు ఇచ్చారని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. ఫిర్యాదు తరుపున ఎపిపి కె.సుధారాణి వాదించారు.

దాడి ఘటనలో కేసు నమోదు

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర రిసార్ట్లో వంట కుక్ మట్టా దుర్గాప్రసాద్పై మద్యం బాటిల్తో దాడి చేసిన కోమరిగిరిపట్నం గ్రామానికి చెందిన బన్నీ,రమేష్ సురేష్పై హత్యాయత్నం, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు అల్లవరం పోలీస్ స్టేషన్లో నమోదు చేశారు. శుక్రవారం అమలాపురం డిఎస్పి ప్రసాద్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మట్టా దుర్గాప్రసాద్ వద్దకు వెళ్లి కేసుపై విచారించారు.

నాలుగు బైకుల చోరీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామంలో గురువారం రాత్రి ఒకేసారి నాలుగు బైకులు చోరీకి గురయ్యాయి. శివాలయం వీధిలో సెల్ మెకానిక్ శివకు చెందిన బైకు, అక్కడే మరో మోటార్ సైకిల్, ఆంధ్ర బ్యాంకు ప్రాంతంలోని చికెన్ సెంటర్ వద్ద రెండు బైకులు చోరీకి గురయ్యాయి. చోరులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - అమలాపురం

రావులచెరువు సోమవారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోవ్వాల నాగలక్ష్మి (55) శుక్రవారం మృతి చెందినట్లు టౌన్ సిఐ వీరబాబు తెలిపారు. అమలాపురం పట్టణం రావుల చెరువు ప్రాంతంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పటల్లో చికిత్స పొందుతున్న నాగలక్ష్మి పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. మృతురాలు నాగలక్ష్మి భర్త నాగేశ్వరరావు, కుమారుడు రాజు, కుమార్తె కట్టా వేణు, మనువలు వెంకట్, మోహన ప్రియ ఇదే ఘటనలో గాయపడడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..అయితే బాణాసంచా అనధికార తయారీ కేంద్ర నిర్వహణకై ఇప్పటివరకు ఎవరిపై కేసు నమోదు చేయలేనట్లు సమాచారం. స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విశేషం. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను మృతుని కుటుంబ సభ్యులను వైసిపి తరపున ఆదుకుంటామన్నారు. బిఎస్పి నాయకులు పాలమూరు మోహన్బాబు మాట్లాడుతూ మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రూ.20 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిఒ 85ను ఉపసంహరించుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే వైద్యులకు తీవ్ర నష్టం కలిగించే జిఒ నెం.85 ను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని జిల్లా వైద్యుల సంఘం డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వైద్యుల సంఘం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ వైద్య విద్యను పూర్తి చేసి ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులకు నష్టం వాటిల్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జిఒ 85తో గ్రామీణ ప్రాంతాల్లో 3 సంవత్సరాల సర్వీసు, పట్టణాల్లో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్నవారికి పిజిలో 30శాతం కోటా ను రద్దు చేయడం అన్యాయమన్నారు. ఈ విధానం అమలు చేయడం ద్వారా ఎంతో మంది పేద కుటుంబాల నుండి వచ్చిన వైద్యులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిఒను ఉపసంహరించుకోవాలని కోరారు. లేని పక్షంలో ఈ నెల 21, 22 తేదీల్లో సాధారణ విధులు బహిష్కరించి, అత్యవసర సేవలను నిలిపి వేస్తామని శాంతియుత నిరసనలు తెలియజేస్తామన్నారు. 23న చలో విజయవాడకు తరలి వెళ్తామని, అప్పటికి ప్రభుత్వం దిగి రాని పక్షంలో 24న భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ను రూపొందించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఎంహెచ్ఒ డాక్టర్ దుర్గారావు దొరకు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో వైద్యులు రాకేష్ కృష్ణ,ఇందిర, మణి కుమార్ లతో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.



డిఎంహెచ్ఒకు వినతిపత్రం అందజేస్తున్న వైద్యులు

ఉచిత వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఆలమూరు

దాతల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాలను పేదలు తప్పకుండా వినియోగించుకోవాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. నర్సిపూడిలో మాజీ ఎంపిపి చైర్మన్ దునే సామినాయుడు, మాజీ సొసైటీ అధ్యక్షుడు రాయుడు వెంకటస్వామి, టిడిపి నేత రాయుడు సతీష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ శిబిరంలో ఉచిత సేవలు అందించిన రాజమహేంద్రవరానికి చెందిన రామ డెంటల్ కేర్, ఆదర్శ హాస్పిటల్, డాక్టర్ మోహన్ డయాబెటిస్ సెంటర్, గౌతమి నేత్రాలయ తదితర ఆసుపత్రుల యాజమాన్యాన్ని, సిబ్బందిని అభినందించారు. ఈ శిబిరంలో వైద్యులు పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సలాది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి ఆత్రేయపురం



నారాయణమ్మ(ఫైల్)

లొల్ల గ్రామానికి చెందిన పైడికొండల నారాయణమ్మ (102) శుక్రవారం మృతి చెందింది. ఈమె ఎవరి మీద ఆధారపడకుండా తన పనులు చేసుకునేది. శుక్రవారం ఉదయం నారాయణమ్మ తన పనులు చేసుకుంటూనే మృతి చెందింది. ఈమెకు నలుగురు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు సంతానం. నారాయణమ్మ మృతికి గ్రామంలోని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, రామకృష్ణారావుపేట, కిలిమ్వారి వీధి, గొంప కొండలరావు గారి అపార్ట్మెంటు కాపురస్తులు బద్ది (లేటు) సుబ్బారావు గారి కుమారుడు బద్ది నాగరాజు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించిన ది. 29-10-1957 సం॥ తేదీన బద్ది బుల్లియ్య అనే తాతయ్య (తాతగారు) నాకు వ్రాయించి ఇచ్చిన శెటిల్మెంటు దస్తావేజు నెం. 2333/1957 (SRO, ప్రత్తిపాడు)ను జిరాక్స్ నిమిత్తం ది. 15-9-2024వ తేదీన ప్రస్తుతం అద్దెకు ఉంటున్న మా ఇంటి నుండి కాకినాడ 2వ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా ఒరిజినల్ శెటిల్మెంట్ దస్తావేజు పోయినది. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల పై అడ్రస్ నందు గాని, ఈక్రింది సెల్ నెంబరుకు గాని తెలియజేయగలరు.

బద్ది నాగరాజు, S/o. సుబ్బారావు
కాకినాడ, సెల్: 94914 69354

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి S/o. (లేటు) కలికిమూర్తి, డో.నెం. 104-6-51, బాలాజీపేట, రామకృష్ణ నగర్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజులు నెం. 1) 4903/1967, 2) 2905/1977** నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు ది. 17-9-2024వ తేదీన నేను కవరులో పెట్టుకొని నా మోటార్ సైకిల్పై రాజమహేంద్రవరం హెడ్ పోస్టాఫీసు వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియపరచిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి
సెల్: 8008320235

పాస్పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామ వాసి అయిన లింగం రమాదేవి అను నేను సామర్లకోటలో ది. 10-09-2024వ తేదీన ఇంటి నుండి సామర్లకోట స్టేషన్ సెంటర్కు జిరాక్సు కోసం వెడుతుండగా మార్గ మధ్యలో నా పాస్పోర్టు పడిపోయినది. నా పాస్పోర్టు నెంబర్: **N6286223.** కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్కు తెలియజేయ గలరని కోరుచున్నాను.

లింగం రమాదేవి
W/o. గంగాధర్ బాబు, డోర్ నెం. 15-51
హరిజనపేట, వేట్లపాలెం-533434
సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9063332777

కిమ్స్లో 'స్మార్క్' సమావేశాలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల్లో ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న 'దక్షిణ భారత వైద్య విద్యార్థుల వార్షిక ప్రయోగాత్మక అవగాహనా సమ్మేళనం (స్మార్క్)" సమావేశాలలో రెండవ రోజు అనేక వర్క్ షాప్ లు, పేపర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించారు. కిమ్స్ ఫోరెన్సిక్ విభాగ అధిపతి డాక్టర్ గోలకోటి రంగారావు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ విభాగం వారిచే ఏర్పాటు చేయబడిన నేర పరిశోధన మరియు ఆయుధ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డీన్ డా.ఆనంద్ ఆచార్య మాట్లాడారు. స్మార్క్ సమావేశాలను విజయవంతంగా నిర్వహిస్తున్న విద్యార్థులను వారికి మార్గదర్శకులుగా ఉన్న డీన్ డా.ఆనంద్ ఆచార్యని, ఉపాధ్యాయులు తదితరులను కిమ్స్ చైర్మన్ కెవివి. సత్యనారాయణ రాజు, కిమ్స్ ఎండ రవి కిరణ్ వర్మ అభినందించారు.



సమావేశంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలు

మహారాజశ్రీ కాకినాడ 7వ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
O.S.No.840/2020

Between
Union Bank of India ... **Plaintiff**
Sarpavaram Branch,
Kakinada
and
1. **Mamidala Varalakshmi**
W/o. Ramakrishna
2. **Mamidala Ramakrishna**
S/o. Rama Rao, D.No. 14-8-1B/D3,
Satya Prasanna Nagar,
Bhaskar Estates, Kakinada
... **Defendent's**

పై నెంబరు దావాలో వాదిగారు తనఖా బాకీ వసూలు నిమిత్తం మీపై దావా వేయగా, మీకుఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపినప్పటికి మీరు కావాలని తీసుకుని యుండలేదు. కావున కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 4-10-2024వ తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. సదరు దినమున మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయి ఆక్షేపణలున్న యెడల తెలుపు కొనవచ్చును. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్,
వాది తరపు అడ్వకేట్,
డోర్నెం. 64-4-10/2, జి-2, సిరితేజ అపార్ట్మెంట్, ప్రతాప్నగర్, కాకినాడ.
ఫోన్: 9849170270
కాకినాడ
15-9-2024

SUMMONS
(Substitute Service under order V rule 20 CPC as per orders of the Hon'ble Count)

IN THE COURT OF THE VIII ADDL JUNIOR CIVIL JUDGE COURT:: KAKINADA
O.S. 191/2024

Between
KRISHNA GEETHA CONSTRUCTIONS,
Rep by its Managing Partner
Seemakurty Bhaskar Rao **...Plaintiff**
AND
Tatvarty Sunitha **... Defendant**
To
Tatvarty Sunitha,
W/o. Tatvarty Srinivasa Rao, aged 45 years, Door No. 3-17-47/26, 4th street, Lakshmi Nagar, Kakinada.

That as per the orders of the Hon'ble court notice is hereby published that you shall appear before the Hon'ble court on 04-10-2024 either in person or through your advocate at **10:30 A.M on 04-10-2024** before the Hon'ble court, if you fail to appear the matter will be heard and decided by the Hon'ble court as per law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble court dated: **12-09-2024.**

BATCHU RAJESH
Advocate, Door No. 25-6-37/A,
Gamjamvari Street, KAKINADA
Kakinada
19-09-2024

యాత్రికులకు ఆహారం అందజేత

ఆలమూరు : వాడపల్లి వెంకన్న దర్శనానికి బిక్కవోలు మండలం రామాపురంకి చెందిన పలువురు పాదయాత్ర ద్వారా శుక్రవారం బయలుదేరారు. ఈ క్రమంలో మండ లంలోని గుమ్మిలేరుకి చెందిన సర్పంచ్ గుణ్ణం రాంబాబు గమనించి, కొత్తూరు సెంటర్ వద్దకు వచ్చేసరికి వారికి ఎస్జెఆర్ కళ్యాణ మండపం వద్ద తాగునీరు తో సహా ఆహార పొట్లాలను అందజేశారు. దీంతో వారంతా సర్పంచ్ రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

SARVARAYA TEXTILES LIMITED
Registered Office: Beach Road, Kakinada, Kakinada District, Andhra Pradesh-533001.
Email ID: mystlkkd2020@gmail.com CIN: U17120AP1956PLC000814

NOTICE is hereby given that:

1. The 68th Annual General Meeting AGM] of the Company is scheduled to be held on Saturday, 28th September, 2024 at 2.30 P.M. at Beach Road, Kakinada, Kakinada District, Andhra Pradesh to transact the business as detailed in the Notice convening the Annual General meeting.
2. The Register of Members of the Company and the Share Transfer Books of the Company will be closed from 23rd September, 2024 to 28th September 2024 (both days inclusive) for the purpose of Annual General Meeting, in terms of Section 91 of Companies Act, 2013 read with Rule 10 of the Companies (Management & Administration) Rules, 2014.
3. The Company could not provide e-voting facility since the demat data could not get activated from the depositories through RTA.
Members are informed that:
(a) The dispatch of Notice of AGM is being sent to all the Members at their postal address or email address registered with the Company.
(b) In case of any queries related to the Annual General Meeting, members can send their queries to **sgsstl@yahoo.com**
(c) The manner of voting of members being present in the AGM will be on proportion principle i.e. one share one vote unlike one person one vote principle.

By order of the Board of Directors For Sarvaraya Textiles Limited
Date: 20.09.2024 **Sd/- Mr.S.B.P.S.Krishna Mohan**
Place: Andhra Pradesh **Managing Director**



రికార్డులు పరిశీలిస్తున్న ఏలూరు రేంజ్ ఐజి అశోక్కుమార్

కొత్తపేట పిఎస్ను పరిశీలించిన ఏలూరు రేంజ్ ఐజి

ప్రజాశక్తి-కొత్తపేట

సాధారణ తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ కొత్తపేట పోలీస్ స్టేషన్ ను శుక్రవారం పరిశీలించారు. స్టేషన్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసులపై సత్వరం స్పందించి వాటిని పరిష్కారం చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్ఐ జి.సురేంద్రకు సూచించారు. ఆయన వెంట జిల్లా ఎస్పి బి.కృష్ణారావు, టౌన్ సిఐ జేమ్స్ రత్న ప్రసాద్ ఉన్నారు.

ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, లాలాచెరువు, హౌసింగ్ బోర్డు కాలనీ, డో.నెం. 5-253రు కాపురస్తులు ధర్మలకోట సోమేశ్వరరావు గారి భార్య ధర్మలకోట విజయ, ఆధార్ నెం. 6149 8033 8634 ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

దస్తావేజు నెం. 8230/2022 గల ఆస్తిని తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, తిలక్రోడ్లో గల డో.నెం. 86-4-15 రు కాపురస్తులు **గులమ్ దస్తగిరి గారి కుమారుడు ఎండి.అక్బర్,** వయస్సు 56 సం॥లు, ఆధార్ నెం. 8078 1295 2519 గల ఆస్తిని కొనుగోలు చేసుకొనుటకు ఒప్పందం కుదుర్చుకుని ఉన్నారు. ఈదిగువ తెలిపిన ఆస్తిపై ఎవరికైన ఏమైనా ఆక్షేపణ ఉన్న ఎడల మాకు ఈ ప్రకటన రోజు నుండి 10 రోజులలో లిఖిత పూర్వకంగా తెలియపరచవలెను. లేనిఎడల ఈ ఆస్తి నిర్వివాద, నిష్పేచి ఆస్తిని నా క్లయింటు నమ్మి రిజిస్టర్ సేల్ డీడ్ చేసుకొనబడును. తరువాత వచ్చిన ఎటువంటి వివాదాలు మా క్లయింట్పై బైండోవర్ అవవు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి రూరల్ గాంధీ ప్రకాశం నగర్ పంచాయతి ప్రస్తుతం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన బ్లాక్ నెం. 3, జోన్ 'సి' చెందిన జిరాయితీ మెరక ఆర్.యస్. నెం. 238/1రు య. 41-31ట్లున్నూ, ఆర్.యస్. నెం. 238/2య. 15-23 ట్లున్నూ, వెరశి య. 56-55ట్లులో య 2-00ట్లులో ఉత్తరం దిశ య. 0-60 ట్లు భూమికి యితరుల తాలూకు భూమితో కలిపి వెంకట్రామయ్య నగర్ అను పేరుతో లే-అవుట్ చేయించిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం. 38 రులో పడమర దిశ చ॥గ॥ 95-0ల్కు చ॥మీ॥ 79.42 ర్లు స్థలములో నాచే నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ నందు ఆర్.సి.సి. ఫస్ట్ ఫ్లోర్ నందు ఎ.సి.సి. గల జి+1 మేడ యిల్లు, డోర్ నెం. 73-10-03/2ఎ రు (అసెస్మెంట్ నెం. 1064031244) యింటికి హద్దులు.

తూర్పు: అ. 54-0లు యీ నెంబరు ప్లాటులో చక్రవర్తుల చంద్రరావు వగైరాల తాలూకు యిల్లు. **దక్షిణం:** అ. 15-4లు అ. 20-0లు వెడల్పు గల లే-అవుట్ రోడ్డు. **పడమర:** అ. 54-6లు ప్లాటు నెం. 37రు. **ఉత్తరం:** అ. 15-4లు ప్లాటు నెం. 40రు.

యీ హద్దుల మధ్య చ॥గ॥ 95.0లు స్థలమున్నూ, అందలి గల యిల్లు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అలమార్లు వగైరాలున్ను అందలి గల కరెంటు సర్వీసు నెం. 1433055105126256 రున్నూ మామూలు మార్గములు, రివాజు దారి మార్గములు వగైరాలు మంచినీటి కుళాయిన్నూ మామూలు మార్గములు, రివాజు దారి మార్గములు నాకు గల యావత్తు యాజిమెంటు హక్కులతో సహాయున్నూ మీకు విక్రయించడమైనది.

K.NARENDRA KUMAR, Advocate
R/o. D.No. 18-7-14/A, Lingampet, 1st Street, Behind Vambey Houses,
Rajamahendravaram, Cell: 9948175317
Dt: 20-09-2024

క్రీడా పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రావులపాలెం

మండలకేంద్రం రావులపాలెం ఎస్విఎస్ జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ఎస్జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీల్లో స్థానిక భాష్యం పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో అండర్ 14 విభాగం నుంచి జస్మిత, తనూష, అండర్ 17 విభాగం నుంచి హాసిని, హర్షిణి, విజయలక్ష్మి, అనురాధ, రేణుక, ఫారిభి మండల స్థాయి నుంచి నియోజకవర్గస్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సూరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ రామకృష్ణ, జోనల్ ఇన్చార్జి శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ సూరిబాబు, పిఈటీ మహేంద్ర, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

భూమి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

అన్నదమ్ముల మధ్య భూమి సమస్యను శుక్రవారం అధికారులు పరిష్కరించారు. వివరాలు ఇవి. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన జనవాణి కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం నక్కా రామేశ్వరానికి చెందిన చక్కా శ్రీనివాస్ తనకున్న భూమి సమస్యను వివరించాడు. మేము ఇద్దరు అన్నదమ్ములం అని మా తండ్రి 30 సెంట్ల భూమి ఇద్దరికి సమానంగా పంచిపెట్టినప్పటికి నాకు రావలసిన భూమిని నాకు ఇవ్వకుండా నన్ను మోసం చేస్తున్నారని మా సోదరుడి కొడుకు గ్రామ వాలంటీర్ గా చేస్తూ నా భూమి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లవరం మండల జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి బాబులు టిడిపి అల్లవరం మండల అధ్యక్షులు సత్తిబాబు రాజు, ఎస్ఐ హరీష్, గ్రామ విఆర్ఒ, గ్రామస్తుల పర్యవేక్షణలో తన భూమిలో తాను ఇల్లు నిర్మించుకునే విధంగా మధ్యవర్తుల సమక్షంలో మాట్లాడారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నేను అర్జీపెట్టిన వెంటనే నాకు అండగా స్పందించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
A.A.C.F. No. 24 of 2023

Between:
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Rajamahendravaram Branch, Represented byits Foreman/ Branch Manager, Mr. Mattaparthi Veera Venkata Satyanarayana Murthy, S/o. Ramanna. ***...Disputant***
AND
Sape Suryaprakash and Others
...Opponents
7. Pulidindi Raja Sekhar, S/o. P.Nageswara Rao, Hindu, aged 39 years, R/o. D.No. 7-65, Budithi vari peta, Nedunuru, Inavilli Mandal.

Disputant Company వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 12,89,909/-లు రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్లో 7వ అపోనెంట్ అయిన అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారు ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 27-9-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయముగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By Order of
Deputy Registrar of Chits
KAKINADA

Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
A.A.C.F. No. 32 of 2023

Between:
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Rajamahendravaram Branch, Represented byits Foreman/ Branch Manager, Mr. Mattaparthi Veera Venkata Satyanarayana Murthy, S/o. Ramanna. ***...Disputant***
AND
Tumu Satyaveni and Others
...Opponents
1. Tumu Satyaveni, W/o. Tumu Satyanarayana, Hindu, aged 53 years, Proprietor Sri Vinayaka Travels, Opp. Surya Palace, Laxmivarapu peta, Rajamahendravaram, R/o. D.No. 12-11-108, A.B.Nageswara Rao Road, Chukka Enclave, Aryapuram, Rajamahendravaram.
2. Tumu Satyanarayana, S/o. T.Surya narayana, Hindu, aged 58 years, Proprietor Sri Vinayaka Suppliears, Opp. Surya Palace, Laxmivarapu peta, Rajamahendravaram, R/o. D.No. 12-11-108, A.B.Nageswara Rao Road, Chukka Enclave, Aryapuram, Rajamahendravaram.
3. Jalluri Gopinadh Swamy, S/o. J.Satyanarayana, Hindu, aged 33 years, Assistant Manager, Cipla Ltd., Konthamuru, Rajamahendravaram, R/o. D.No. 62-15-3/1, backside R.C.M. School, Konthamuru, Rajamahendravaram.
5. Tuti Venkatesh, S/o. T.Sambasivarao, Hindu, aged 55 years, Managing Partner, Shine Intex, D.No. 79-7-5, Old Somulamma Temple Street, Syamala Nagar, Rajamahendravaram.

Disputant Company వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 3,82,760/-లు రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్లో 1, 2, 3 మరియు 5వ అపోనెంట్స్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారు ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 27-9-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయముగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By Order of
Deputy Registrar of Chits
KAKINADA

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 195 /2023 I.A.S.R.No.2678/2021
O.S.No.138/2010

Between
కలిగినీడి సత్యవతి వగైరాలు **... పిటీషనర్లు**
మరియు
గవర సత్యవతి వగైరాలు **... రెస్పాండెంట్లు**
టు
1) గవర సత్యవతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) గవర రామారావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యానాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషన్ ను సకాలంలో దాఖలు చేయనందున సదరు 3వ రెస్పాండెంట్ పై పిటీషన్ abate అయినందున, abatement set aside పిటీషన్ దాఖలు చేయుటలో కలిగిన 592 రోజుల delayను condone చేయించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥**లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

తిక్కా వెంకట ప్రసాదరావు,
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075
అమలాపురం
15-9-2024

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 196/2023 I.A.S.R.No.2678/2021
O.S.No. 138/2010

Between
కలిగినీడి సత్యవతి వగైరాలు **... పిటీషనర్లు**
మరియు
గవర సత్యవతి వగైరాలు **... రెస్పాండెంట్లు**
టు
1) గవర సత్యవతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) గవర రామారావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యానాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు చేసిన పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥**లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

తిక్కా వెంకట ప్రసాదరావు,
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075
అమలాపురం
15-9-2024

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 193 /2023, I.A.S.R.No.2678/2021
O.S.No. 138/2010

Between
కలిగినీడి సత్యవతి వగైరాలు **... పిటీషనర్లు**
మరియు
గవర సత్యవతి వగైరాలు **... రెస్పాండెంట్లు**
టు
1) గవర సత్యవతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) గవర రామారావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యానాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషన్ ను సకాలంలో దాఖలు చేయనందున సదరు 3వ రెస్పాండెంట్ పై పిటీషన్ abate అయినందున, abatement set aside చేయించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు చేసిన పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥**లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చు కొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

తిక్కా వెంకట ప్రసాదరావు,
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075
అమలాపురం
15-9-2024

మహారాజశ్రీ పెద్దాపురం సివిలు జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No.11 of 2024

Between:
కందుల సరస్వతి గంగాధర్ ...పిటిషనర్
AND
అడపా రఘు ...రెస్పాండెంట్స్
రెస్పాండెంట్లు:
1. అడపా రఘు S/o. వెంకటేశ్వరరావు, Age 40 years, హిందువు, గోల్డ్ బిజినెస్, రాజమహేంద్రవరం, E.G. జిల్లా.
2. పైడిపల్లి సూర్యనారాయణ మూర్తి S/O. సత్య నారాయణమూర్తి, Age 58 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
3. అప్పికొండ సుదర్శనరావు S/O. రామ్మోహనరావు, Age 72 years, హిందువు, ప్రతాపనగర్, కాకినాడ రురల్, కాకినాడ జిల్లా.
4. ఆదిరాజు ప్రసాద్ S/O. మంగరాజు, Age 55 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
5. కోరుమిల్లి చిట్టిబాబు S/o. తెలీదు, Age 72 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
6. భళ్ళమూడి నాగేశ్వర రామశాస్త్రి S/o. సూర్య నారాయణ, Age 53 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
7. సారా సురేష్ కుమార్ @ బాబీ S/o. రామారావు, Age 55 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
8. బైలపూడి సత్యనారాయణ S/o Not Known, Age 63 years, Hindu, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
9. అఫిషల్ రిసీవర్, రాజమహేంద్రవరం, E.G జిల్లా

ఇందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా పిటిషనరు తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించమని పై కోర్టు నందు ఇన్ సాల్ వెంట పిటిషను దాఖలు చేసియున్నాడు. మీకు గాని ఇంకా ఎవరికైనా గాని ఆక్షేపణలు వున్న యెడల **ది. 30-09-2024 తేదీన ఉదయం 10-30** ల లగాయతు స్వయముగా కానీ మీతరపు న్యాయ వాదితో గాని పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు చెబుదురు.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
పెద్దాపురం, 14-09-2024
M.K.మొహియుద్దీన్
అడ్వకేట్, పెద్దాపురం

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P .No. 4/2024

మధ్య:
గమిడి కాశీ విశాలాక్షి, (భర్త) సూర్యనారాయణ మూర్తి, వయస్సు 39 సం॥లు, డోర్ నెం. 19-167, ఏనుగులమహల్, H/O. కొత్తపేట, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
...పిటిషనర్
మరియు
R-1: బచ్చు సత్యనారాయణ, (తండ్రి) పుల్లంరాజు, వయస్సు, 41 సం॥లు, డోర్ నెం. 2-22, మెయిన్ రోడ్, కొత్తపేట, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-2: అద్దంకి రుక్మిణి, (భర్త) బాలమురళీకృష్ణ, వయస్సు 45 సం॥లు, డోర్ నెం 3-25, మండపల్లి విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
R-3: బొక్కా గౌరమ్మ, (భర్త) ఏడుకొండలు, వయస్సు, 40 సం॥లు, డోర్ నెం. 19-55, ఏనుగుల మహల్, H/o. కొత్తపేట, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-4: . బోలిశెట్టి వెంకటేశ్వరరావు, (తండ్రి) అప్పారావు, వయస్సు48 సం॥లు, డోర్ నెం. 19-60, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-5: సలాది వెంకటేశ్వరరావు, (తండ్రి) బులి వెంకన్న, వయస్సు 60 సం॥లు, డోర్ నెం. 19-65 ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-6: కుడుపూడి సత్యనారాయణ, (తండ్రి) గన్నిరాజు, వయస్సు 55 years, డోర్ నెం. 19-70, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-7: కొవ్వూరి సురేష్ రెడ్డి, S/O. గన్నిరాజు, డోర్ నెం 10-150, పాలి గ్రామము, అత్రిలి మండలం, ప॥గో॥జిల్లా.
R-8: బయ్యె అమ్మన్న, (తండ్రి) బులి సత్యం, వయస్సు 55 సం॥లు, డోర్ నెం. 19-80 ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-9: గుబ్బల పళ్ళాలమ్మ (భర్త) వీరాస్వామి, డోర్ నెం 19-99, ఏనుగుల మహల్, కొత్తపేట శివారుకొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-10: కుడుపూడి నాగరాజు (తండ్రి) బులి సత్యం, డోర్ నెం 19-71, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
R-11: భారతి శ్రీను (తండ్రి) సత్తియ్య, డోర్ నెం 20-70, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
...రెస్పాండెంట్స్

యిందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబర్ గ్రంథములో రెస్పాండెంట్స్ దివి 18-10-2024 తేదీన వాయిదా అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడం అయినది. **దివి. 18-10-2024 తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియపరచుకొనవలెను.
(కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారం)
కొత్తపేట -9-202
జి.నారాయణప్రసాద్
పిటిషనర్ తరపు న్యాయవాది